"ఒక్కటైతే...?"

తుమ్మేటి రఘోత్తంరెడ్డి

సూర్యుడు అస్తమించిన పడమటి ఆకాశం.... సిందూరంలా, మందారంలా- నేటి రాజకీయవేత్తపార్టీలు మార్చినట్టు, క్షణం క్షణం రంగులు మారుస్తోంది.

మేతకెళ్లిన పశువులు ఊళ్ళోకి ప్రవేశిస్తున్నయ్. పశువుల్ని తప్పుకుంటు 'దబ దబ' అడుగులేస్తూ ఇంటికి వస్తోంది కాంతమ్మ నెత్తిమీద కలుపుతీసిన బాపతు పచ్చిగడ్డి బరువు హెచ్చినట్టు అవుతోంది.

"హబ్బ.... రాను రాను ఏడురోకలి అయినట్టు- బరువు కావట్టైన- ఎదురుంగ నన్న రాకపాయె!.... దొరికినయో లేదో? ఏంజేత్తాందో? కోళ్ళు బాతులు ఆగం ఆగం అయితాండాలె. బర్రె అచ్చి దుడ్డెను సీకిచ్చుకుంటాందో ఏందో?" కాంతమ్మ ఆందోళనపడుతూ ఇల్లుచేరింది.

లోకసభలో సభ్యుల ముష్టి, వాగ్యుద్ధాల్లా, కోడి, పిల్లలు, బాతులు 'కయ్యార కయ్యార' మొత్తుకుంటు కలియబడుతున్నయ్. దుడ్డె దగ్గరికివెళ్ళి బర్రెపాలు చీకించుకుంటోంది. కాంతమ్మ నెత్తిమీద పచ్చిగడ్డిమోపును చూసి దుడ్డెను ఒక్కతన్ను తన్ని బర్రె కొట్టంలోకి పరుగెత్తుకొచ్చింది.

గడ్డిమోపును మట్టులోవేసి తలుగు అందుకుని బర్రెను కట్టేస్తూ.

"దీనింట్ల మన్నువడ సీకిచ్చుకోనె సీకిచ్చుకుంటాంది. ఊఁ.... ఈనె ఎటువోయి నట్టు?" అంటూ కొట్టంలోంచి బయటకువస్తూ ఇంట్లోకి చూసింది. ఇంట్లో దీపం

---

3. Monthly Review, ఏప్రిల్ 1980, సంపాదకవ్యాసం
4. రిచర్డ్ నేషన్స్, The economic structure of Pakistan and Bangladesh. రాబిన్ బ్లాక్‌బర్న్ ఎడిట్ చేసిన Explosion in a subcontinent అనే సంకలనంలోని వ్యాసం.
5. J. D. సేథి, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ దినపత్రిక, అక్టోబర్ 30, 1981.
6. M. L. దాంత్‌వాలా, Poverty in India, Then and Now. 1870 1970. (Macmillan Co.)
7. అమలేందు గుహ, Planter Raj to Swaraj (ICHR, Delhi). ఇది గుహ చెప్పిన బెంగాలీ అబద్ధం కాదనడానికి నిదర్శనగా దీనిని తిలోత్తమ మిశ్ర- ప్రముఖ అస్సాం ఉద్యమమేధావి- తాను మదరాస్ సెమినార్లో చదివిన వ్యాసంలో ఉటంకించింది.

మిణుకు మిణుకు మంటూ వెలుగుతోంది. మనిషి అలికిడి లేదు. వెనక్కి తిరిగి చూసింది. చిన్న పాలేరు గడ్డిమోపుతెచ్చి వడేశాడు.

"ఆ కోళ్ళను బాతుల కమ్మరా" అని వానికి పనిపురమాయించి కాంతమ్మ ఇంట్లోకి నడిచింది. అప్పటికే చీకట్లు చిక్కగా-దేశపు సమస్యల్లా ముసురుకుంటున్నయ్.

ఇంటిలోపల అర్రిలో- దీపం ముందుకూర్చుని 'బోరెం' ముడుస్తూ ఉన్నాడు రంగారెడ్డి. ముడుస్తున్న బోరెంను చూసి

"ఎడ దొరకలేదా ? అని అడిగింది.

"లే...." రంగారెడ్డి క్లుప్తంగా సమాధానమిచ్చాడు.

"కోడవటి లింగయ్యను అడుగకపోయినవు, నాలోరోజులు ఆగినంక ఇత్తులమ్మ కచ్చి ఇత్తనని."

"అడిగిన- లెవ్వన్నడు- అడుగంగ అడుగంగ అయిదు సొప్పనైతె నాలుగు వందలిత్తనన్నడు."

కాంతమ్మ ఏమీ మాట్లాడలేదు. కాళ్ళు చేతులు కడుక్కొని ఎసరు పెట్టడం కోసం 'ఎస్ల'తీసుకుని బాయి మీదికి వెళ్ళి ఇంట్లోకి వచ్చేసరికి, బోరెం బండిలోవేసి కుంచం, అంచెలు తీసుకుని గుమ్మి దగ్గరికి వెళ్ళాడు రంగారెడ్డి

"సద్దికి బియ్యం పెట్టనా ? అంది కాంతమ్మ.

"పెద్దువుగనిరా - గీన్నిఇత్తులు బండ్లెవోసినంక"

కాంతమ్మమనసు ఉస్సురంది- పగలంత వంచిననదుం ఎత్తకుండ మొక్కజొన్న పెరట్ల కలుపుతీసింది. అదీ వచ్చేపోయే వానజల్లుకులడుస్తూ. అయినా తప్పుతుందా ? ఇత్తులుఅమ్మితేనే పొలంలోకిఎరువు. ఎరువుతెస్తేనే పొలంనాటు. ఆ నాటు అయితెనే మనసుకికాస్త స్వస్థత.

రంగారెడ్డి గుమ్మిలోంచి వడ్లుకొలిచి అంచెలోపోసి ఇస్తాంటె కాంతమ్మ తీసుకువెళ్ళి బండిలోపోస్తోంది- కంచెలో ఎడ్లమేపడానికివెళ్ళిన కొడుకుకూడ అప్పుడే వచ్చాడు. పేరు చంద్రిరెడ్డి- కొట్టంలో ఎడ్లకట్టివేసి గబ గబ బండిదగ్గరికివచ్చి చిన్న పాలేర్ను అడిగాడు. "బండి జమ్మికుంటకారా ?"అని.

"ఆఁ అన్నాడువాడు. కాళ్ళతో బోరెంలోవి వడ్లను తొక్కిసరిచేస్తూ- చంద్రి రెడ్డి కూడ బండిఎక్కి వడ్లుసరిచేస్తూ తొక్కుతున్నాడు- వారిద్దరు 'గుసగుస' లాడుతున్నరు.

"ఒక్కటైతే.... ?"

"ఆఁ నిన్నుతీస్కపోడు, నన్నే తీస్కపోతడు" పాలేరు.

"అహ- సూడు- నన్నే తీస్కపోతడు 'పైలు' కొనుక్కోవాలె". ఆరోక్లాసు చదువుతున్నవాడికి చదువుమీదశ్రద్ధ. వాడికంటె కాంతమ్మకి మహాశ్రద్ధ. "వాన్ని సదివియ్యాలె. ఎన్నికష్టాలుపడ్డాసరె ఎద్దుముడ్డి పొడవబెట్టద్దు" ఈ విషయంలో ఆమె చాలా పట్టుదలగావుంది.

"గుమ్మి ఊడ్చిపోత్తవా ?- పోసి తెల్లారేందింటవు ?" అసహనంగ నాలుగో సారి అంది కాంతమ్మ. రంగారెడ్డి కొలుస్తూనే వున్నాడు. ఆమెకుతెలుసు ఆయన ఏం మాట్లాడడని. మౌనంగ పనిపూర్తి చేసి దుమ్ము దులుపుకుని వంటప్రయత్నంలో మునిగింది.

రంగారెడ్డి బోరెంమడిచి బండికి కట్లుకట్టి ఆకాశంకేసి చూశాడు. సమయం కోసం. ఆ డమాసం గుడ్డివెన్నెల మేరుపర్వతాల్లా నల్లని మేఘాలు కారుదున్న పోతుల్లా కదిలిపోతున్నాయ్.

"వాన అచ్చేటట్టు వున్నది. బండి కొట్టంల పెడ్తాం ఆసరపట్టర్రి" అంటూ కొడుకును, పాలేరునిపిలిచి బండిని కొట్టంలోకి నెట్టారు.

"ఇగపో.... పొయ్యి పొద్దుగాలరా కస అమ్మకు అలుక్క పూతకు ఆసరగా ఎడ్లు గొడ్లు పదిలం" పాలేరు గుండెల బండ పడ్డంత పనిఅయింది. కొడుకు ముఖం చీకట్లో విప్పారింది అల్లిపూవులా. పాలేరు దిగులుగా ఇంటిదారి పట్టాడు.

X X X X

పడుకున్న రంగారెడ్డి మెదట్లో ఎన్నో ఆలోచనలు తేనెటీగల్లా ఓకొలిక్కరావు వస్తైఅర్థంకావు. బయట ఆకాశం ప్రసవ వేదనపడి హోరున గాలి వర్షం పచ్చివెలిసింది ఇక రంగారెడ్డికి నిద్రపట్టడంలేదు.

"నడిజాము దాటివుంటది. పోవాలె, లేటైతే 'బీటి అందది' లేచి భార్యని కేకే సిండు ఆమె త్రుళ్ళిపడి లేచింది కోడికురుకులాగ ఒక నిద్రలేసింది అంతే లేచి చద్ది కట్టడంకోసం వంటింట్లోకి వెళ్ళింది కొడుకును లేపి పదిసార్లు పిలిచినా లేవనివాడు ఒక్కపిలుపుకే లేచాడు. వాడికి నిద్రలో కూడ అదే యావ.

903

రంగారెడ్డిబండికట్టి వీధిలోకి తీసింది. పగ్గాలు కొడుకు చేతికి అందించి బండి ముందు నిలబడ్డాడు.

కాంతమ్మ మౌనంగా బంకిలో సద్దిముల్లెపెడ్తూ- "పదిలంబిడ్డా! బాపు అటూ ఇటూపోతే, వడ్లకుప్ప పదిలం- పంతులురాసిచ్చిన 'పైల'సిల్కు బాపుకియ్యి, కొనిత్తడు" అంది.

ఈ గొడవలేంపట్టనట్టు నెమరువేస్తున్న ఎడ్ల అమాయకపు ముఖాలకేసి చూస్తున్నాడు రంగారెడ్డి. ప్రకృతి నాచినపులిలా నిశ్శబ్దంగాఉంది.

బుజంపై చిరిగిన రవికను ఓసారిచూసుకుని కొంగు బుజాలచుట్టు కప్పుకుంటూ చెప్పలేకలేకచెప్పింది- రవిక గుడ్డతెమ్మనికాదు.

'ఇల్లు ఊడ్చినట్టున్నది తులం నూనెసుక్కలేదు. పైసలుమిగుల్తె ఓ అంగి బట్ట తెచ్చుకో. ఎటన్నవోతె ఓ అంగిపేగన్నలేదు-" చెప్పాల్సినవిఉన్నా చెప్పలేకపోయింది, రంగారెడ్డి మౌనంచూసి.

రంగారెడ్డి ఏమీఅనలేదు. బండెక్కి కూర్చున్నాడు.

"ఎన్నైతెగటాయె- ఎవతన్న అత్తెనేమో అచ్చింది మూడురూపాలకు. లేకుంటె నల్గురితోని నేనను, తీస్కపొయ్యి నారుపీకు- ఎటుతిరిగి రేపు అంబటాల్లకు నాటుకు అందత్తె."

కాంతమ్మ 'సరే'నన్నట్టు మౌనంగ తలఊపింది. బండికదిలింది- మెత్తని తడినేలపై. 'రేపటిగతిఎట్ల'? బండి చీకట్లో కల్సిపోయేంతవరకుచూసి అనుకుంటూ ఇంట్లోకి నడిచిందికాంతమ్మ.

దాదాపు ఇరవై కిలోమీటర్లు- రేగడిబురదలో పీక్కుంటూ- వాగు, వంతలు దాటి జమ్మికుంట మార్కెట్ రోడ్డెక్కిందిబండి. ఎండవేడికాస్తా తీవ్రమౌతుంది. మార్కెట్‌కు వెళ్ళేబండ్లు, రంగారెడ్డి బండికిముందు వెనకా బాగానేఉన్నయ్.

"ఏఊరయ్యా- పచేలా"?" చెంగావిషంచె నెత్తిమీదవేసుకుని, కాంటా పుస్తకం చంకలో ఇరికించుకుని ఇకిలించాడోక అడ్తీగుమస్తా.

"రంగయ్యపల్లె" రంగారెడ్డి ముక్తసరి సమాధానం-

"ఎవరిఅడ్తీ?" మరో ముసలిగుమస్తా అద్దాల్ని ఎగదోసుకుంటు-

"కైలాసంఅడ్తీ"

904

నగదు ఇప్పిస్తామంటూ ప్రతిఆసామిని మా అడ్తీకిరా అంటె మా అడ్తీకిరా! అని వేధిస్తున్నారు.

ఏఊరయ్యా-పటేలా ? ఎవలద్ది ? అయినో కుర్రగుమస్తా అడగ్గానే చిర్రెత్తు కొచ్చింది రంగారెడ్డికి.

"ఏల్లైఊరు- కాసిల గంగరాంవని అద్ది, నీతల్లి.... గబ్బిలాలుతలిగినట్టే".

బండి మార్కెట్లోకి ప్రవేశించింది- మార్కెటునిండ చిక్కగా- దేశజనాభాలా బండ్లు- ఎడ్లు, మనుషులతో కిటకిటలాడుతోంది. అరుపుల కేకల ధ్వనుల్తో కోలాహలంగ అదో గందరగోళపు సంతలా ఉన్నది.

ఎప్పుడూ వెళ్ళె అడ్తి గద్దె దగ్గరికి వెళ్ళి రంగారెడ్డి బండి ఆగింది కొడుకును బండి దిగమని అటూ - ఇటూ చూస్తున్నాడు మనిషి సాయంకోసం.

"ఏం పటేలా వానబాగ కొట్టిందా అటు.? అడ్తిగుమస్తా వెంకటనర్సయ్య పనిలేని పలకరింపు ప్రశ్న.

"ఆఁ బాగనే కొట్టిందిగాని గిట్ల గీ బండి గద్దెదగ్గరికి పట్టు" అని బండిలోని వడ్లను తోడి కుప్పబోశాడు- బంగారపురంగులో మసూరివడ్లరాసి. రాయి, రప్ప లేకుండచేసి రాసిని శుభ్రం చేశాడు.

"బాపు.... ఆకలి" అంటు చాలాసేపట్నుంచి గుణుస్తున్నాడు కొడుకు.

"శేటు ఉన్నాడా ?" రంగారెడ్డి వెంకటనర్సయ్యని అడిగాడు.

"ఆఁ- ఉన్నడు రెండోనంబరు గద్దెదగ్గర పాట మొదలైంది. ఆన్నే ఉన్నడు."

"సరె గడిసేపు ఇటు సూడు ఎంకటనర్సయ్యా గా నల్లదాకావొయ్య రెండు బుక్కల సద్దితిని అత్తం." అని చెప్పివెళ్ళి తినివచ్చేసరికి రంగారెడ్డి ధాన్యం ధర నిర్ణయించారు.

అసామి లేకపోతేనేం ? అడ్తిదారుఉంటె చాలదా ? అమ్మేవాడిదేం లొట్టపీసు అమ్మించేవాడిదిగాని.

"ధర అయిందా ? ఎంకటనర్సయ్యా ?" అత్రితగా అడిగాడు రంగారెడ్డి.

"అంఁ- నూటఇరవై" కాంట పుస్తకంలో వివరం రాసుకుని చెప్పివెళ్ళాడు వెంకటనర్సయ్య.

కొన్నవాడి తాలూకు ఆడకూలీలు నల్గురు కొన్ని ఖాలీసంచుల్తో వచ్చా905

"ఇవి మా శేటు కొన్నడట, ఎత్తుతానం పటేలా" అని సమాధానం కోసం

చూడకుండా వడ్లు సంచుల్లోనింపి వెళ్ళారు దోపెడువడ్లు అడుక్కొని.

పొద్దువాలింది ఆకాశం మేఘావృతమైంది. అంతా ఆదుర్దాపడుతున్నారు. హమాలీలు 'కాంటాలు' సరిగా సర్దుతున్నారు. 'దాడవాయిలు' చెయ్యికి చిన్న చేడబ్బాలు తగిలించుకుని వచ్చి కాంటాల దగ్గర నిలబడ్తున్నారు.

"కాంట మొదలుబెట్టుడు అల్బంగ మొదలు బెట్టవట్టిరి ఏందయ్యా? ఎంకట్నర్సయ్యా?" గద్దెలమీద కాంటల్ని సరిచేస్తున్న హమాలీలనుచూస్తూ రంగారెడ్డి అడిగాడు.

"ఆఁ– ఇంకనయం మొత్తానికే పనులు బందువెడ్తఁవని కూతున్నరు." కాస్త తెరిపినపడ్డట్టు ధాన్యంబస్తాపై కూర్చుంటూ చెప్పాడు వెంకటనర్సయ్య.

"ఎవలు"? ఆతృతగా అడిగాడు రంగారెడ్డి.

"ఎవలా? హమాలీలు, దాడవాయిలు, ఆడోళ్ళు ఇంక మార్కెట్ల పనిచేసే టోళ్ళందరు."

"ఎందుకని" రంగారెడ్డి.

"ఎందుకేంది కూలిపెరుగాన్నని."

"నీతల్లి ఎవల్నుసూడబెయినా మంచిగనే వున్నది. ఆఁ పరేమైంది! మళ్ళెట్ల పనికచ్చిరి?"

"ఏమైంది: రామబారాలు నడిపిస్తుండ్రు శేట్లు. ఆఖరికి ఇయ్యాల ఒక్కరోజు పనేసి రేపట్నుంచి బందువెడ్తరట గందుకని." అంటూ బస్తాపైనించిలేచి కొద్దిదూరం వెళ్ళాడు ఎవరికోసమో.

జోరీగలా ఓ బిచ్చపుది మొత్తుకుంటుంటె పిడికెడు వడ్లు దానికి వేశాడు రంగారెడ్డి. అంతట్లోనె కాంట మొదలుపెడ్తున్నాం రావయ్యా ఎంకటనర్సయ్యా. అంటూ ఖరీద్దార్ తాలుకు గుమస్తావచ్చి కాంటా దగ్గిర నిలబడ్డాడు. దాడవాయి చిన్న చేడబ్బా గిరగిర తిప్పుతూ కాంటా సపోర్టు వైపుకి ఒరిగి నిలబడ్డాడు.

హమాలీలు ఒక్కొక్క బస్తాతెచ్చి కాంటకి వేస్తున్నారు. రంగారెడ్డి జాగ్రత్తగా తూకాన్ని చూస్తున్నాడు– ఖరీద్దారు తాలూకు గుమస్తా దాడవాయిని తొందర చేస్తున్నాడు 'దబదబ జోకవయ్యా' అని–"రంగారెడ్డి మెల్లగా జోకవయ్యా" అని కోప్పడుతున్నాడు ఇద్దర్ని సంతృప్తిపర్చలేక పోతున్నాడు దాడవాయి ఖరీద్దార్లకి కోపంవచ్చేట్టుచేస్తె

మాత్రం తన పనిసున్న అని ఆ దాడవాయికి తెలుసు- కాంటాతూకం ధాన్యం బస్తా పైపు అధికంగా వుంది అదే చివరిబస్తా- చేడబ్బలో డబ్బెడు వడ్లుతీసుకుని ప్రక్కనే వున్న తన సొంతసంచిలో పోసుకున్నాడు దడవాయి. మరిన్నితీసి హమాలీలకు పెట్టాడు- రంగారెడ్డికి 'చిర్రిస' కోపంవచ్చింది.

"గదేంది" అని రంగారెడ్డి అడిగితె-

"అంతే" అన్నట్టు నిర్లక్షంగా చూశాడు దడవాయి- ఖరీద్దార్ గుమస్తా చూసి చూడనట్టు ఊరుకున్నాడు.

'ఏంవయ్యా ఎంకట్నర్సయ్య గట్ల అడ్డగోలుగతీసి కాలవెట్టుకోవట్టిరి- నీతల్లి జోకుడు పెండ్లాం ముండమొయ్య-' రంగారెడ్డి.

ఆనవాయితీ ప్రకారం వెంకటనర్సయ్య రెండుమాటలు కోప్పడ్డాడు దడవాయిని

స్వతంత్ర భారతదేశపు వెన్నెముకఅయిన రైతుని ఖరీద్దార్లు, అడ్తీదార్లు కాకుండ దడవాయిలు సహితం 'ఉడుతాభక్తిగ' దోపిడి చేస్తున్నారు.

కాంటా అయిపోయింది. మూడు క్వింటాల తొంభై అయిదుకిలోలు. రంగారెడ్డి ప్రాణం 'దస్'మన్నది. "ఇంక అయిదుకిలోలు ఏడవోయినట్టు? సరిగ్గ ఎనిమిది గిద్దెలువోసిన? ఆం."

ఏడవోయినయో తెల్వకముందే వెంకటనర్సయ్య లెక్కచిట్టి చేతిలోపెడ్తూ "మూడు కింటాల తొంభై అయిదు కిలోలు" అన్నాడు. ఆ చిట్టిని కొడుకు అందుకుని చూసి ఆ తెలుగు అంకెలు తెలియక మళ్ళీ తండ్రికి ఇచ్చాడు.

రంగారెడ్డి మనసు లెక్కవేస్తూంది.

'మూడు కింటాల తొంభై అయిదు కిలలు- అయితె అయిదు తక్వవ నాలుక్వింటా లన్న మాట. నాలుగీటికీ నాలుగునూర్లు- నాలుగు ఇరువైలు- నాలుగునూర్ల ఎనభై అన్న మాట- అండ్లఅచ్చేటియి ఏన్ని? పొయేటియి ఎన్నో?'

రంగారెడ్డి ఆలోచనలు పూర్తికాకముందే సంచిమీదినుంచి లేస్తూ

"బస్తాలు ఏంవైన అక్కెరా? పటేలా?" అని అడిగాడు వెంకటనర్సయ్య.

"ఁ అక్కెరే- కని ధరెట్ల?"

"బజార్ ధరే- ఎన్నిగావాలె?"

907

"రెండు కోరమాండల్ బస్తాలు-"

"ఇంకా...." చిట్టీమీద రాస్తూ అడిగాడు వెంకటనర్సయ్య

"ఒక్కటికి ఓ సత్తిపిండి బస్తా"

"అంతేనా ?

"అంతే"

"ఈ చిట్టి తీస్కో.... తీస్కోని లింగశెట్టి గిర్నిలకు పొయ్యి బస్తాలు ఏయించు కచ్చుకో. అచ్చినంక లెక్కసూసి అచ్చిన కాడికి పైసలిత్తడు శేర్" కాంటా పుస్తకం మూస్తూ అన్నాడు.

"లింగశెట్టి గిర్ని ఎక్కడ ?" రంగారెడ్డి.

"అయ్యో నీవడ్లుకొన్నది ఆయినే. మూలమీదికిపొయ్యి ఎవల్నడిగినా సెప్పుతరు".

మార్కెటు వల్చబడుతోంది. ఎండతీవ్రత తగ్గుతోంది. రంగారెడ్డి బండి కట్టుకుని లింగశెట్టి ఆయిల్ మరియు రైస్‌మిల్లులకు పోయిండు.

మెత్తని పరుపులో కూర్చుని ఎవర్తోనో ఫోన్లో మాట్లాడుతున్నాడు లింగశెట్టి. నల్లని చింతపండు బస్తలా వున్నాడు రంగారెడ్డి ఇచ్చిన చిట్టీ తీసుకుని, బస్తాలు బండ్లోవెయ్యమని ఓ హమాలికి పురమాయించాడు.

"ధరెట్ల ?" రంగారెడ్డి

"నూటతొంబై, కోరమాండల్, డెబ్బై సత్తిపిండి." తొణక్కుండా లింగశెట్టి సమాధానం. రంగారెడ్డి ప్రాణం దస్ మన్నది. 'వీని నోటికచ్చిందే పాపం వున్నట్టున్నది' అనుకున్నాడు.

బస్తాలు బండ్లో వేయించుకుని అడ్తీదారు ఇంటికి వచ్చేసరికి అడ్తీదారు మెత్తని మెత్తలకు వొరిగి ఇరవైరూపాయలు, లెక్కచిట్టీ చేతిలో పెట్టాడు- తన కమీషన్ మినహాయించుకుని.

రంగారెడ్డి మనసు భారమైంది.

"బాపూ పుస్తకాలు" పొద్దుట్నుంచి ఒకటే గునుపు. ఇరవైరూపాయలు కొడుకు చేతిలో పెడ్తూ "కొనుక్కచ్చుకోపో" అన్నాడు.

"బండెడువడ్లకు మూడు బస్తాలా? నీతల్లి ఎగుసాయం పెండ్లం ముండమొయ్య ఏం ఎగుసాయం ?" రంగారెడ్డి బండిలోకి చూశాడు "మూడు పళ్ళుంచుకుని మిగతా వన్నీ ఊడకొట్టించుకున్న దౌర్భాగ్యుడి నోరులా" బండి బోసిగావుంది.

రంగారెడ్డి చేతిలో వృత్తి లెక్కచిట్టి తప్ప బీడిముక్కకి కూడ పైసలేదు. కా[illegible] మాటలు జ్ఞాపకం వచ్చినయ్.

"ఇల్లు ఊడ్పినట్టున్నది తుళం నూనెసుక్క లేదు. పైసలుమిగుల్తె ఓ అంగి బట్టతెచ్చుకో- ఎటన్నవోతె ఓ అంగిపేగన్న లేదు." రంగారెడ్డి ప్రాణం ఉసూరంది. అంగిగుడ్డ తీసుకోలేకపోయి నందుక్కాదు. చిరిగిన రవికతో భార్యపడే అవస్థ తలుచుకుని.

"ఏంసుఖపడ్డది అది, నన్నుచేసుకోని"? రంగారెడ్డి నిర్వికారంగా కూర్చుని ఉండిపోయాడు. అడ్తీదారు ఇంటికివచ్చిన చుట్టుపక్కల బండ్లరైతులు ఎవరిపనివారు చేసుకుంటున్నారు. బండి 'రేక'బద్దకివొరిగి ఖాలిగఉన్న బీటిలోకిచూస్తున్నాడు. చెల్లా చెదురుగఉన్న మార్కెటుకూలీలు ఒక చెట్టుకిందికి గుమిగూడుతున్నారు.

ఎవరో రైతుస్త్రీ గడగడ వాగుతూవస్తోంది.

....అమ్మవోతెఅడివి- కొనవోతెకొరివి- ఈ కలీగం పాడువడ- మునిగిపోయేందుకే ఉన్నట్టున్నవి. వానింట్లపీనుగెల్ల గుత్తికాయకేఁవో కింటలు మూడువందలైతె, నూనె కిల పదారట! కాలుకదిలియ్యకుంట దోసుకోవట్టిరి- అడ్డులేదాయె అయిపు లేదాయె. అద్దన్నోడు దోసుకతిన్నట్టు, బీట్లె వాని నోటికచ్చిందే పుణ్యం- దూకాండ్ల వాళ్ళ నోటికచ్చిందేపాపం." అంటూ వొడిలోతెచ్చుకున్న చిల్లరసామానును బండిలో సర్దుతోంది. ఆ ముసలమ్మ మొహంమీద ముడుతలు. అనుభవించిన కష్టాలకి కడ గండ్లకి నిదర్శనంగ ఉన్నయ్.

రంగారెడ్డి ఆ మాటలువిని ఆమెవంకచూసి తల నిలువుగాఆడిస్తూ ఆలోచనల్లో పడిపోయాడు. ఎదురుగా పొడవైన నూనెమిల్లు తాలూకుగోడ. దానిమీద రాజకీయ నాయకీనాయకుల చిత్రాలతో- వాగ్దానాలతో చెయ్యి- రాట్నం- రైతునాగలి, కంకి కొడవలి మున్నగు నానారకాలగుర్తుల్తో రాతల్తో గోడ నానాకంగాళీగావుంది. రంగారెడ్డికి అసహ్యమనిపించింది. తుపుక్కున గోడపైకి ఉమ్మాడు.

రంగారెడ్డి కుడివైపుకి చూశాడు- మార్కెట్లో కూలిలైన హమాలీలు- గంప స్త్రీలు- బండ్లవాళ్ళు ఇంకా ఎందరోపనివారు బాగాగుమిగూడారు. ఆ గుంపుమధ్య లోంచి ఓయువకుని గొంతు విన్పిస్తోంది ఆవేశంగా.

"....అందుకని మనఁవంత రేపట్నుంచి పనులు బందువెట్టాలె- లేకుంటె కలుత్తలేదు. ఎన్నిసార్ల సెప్పినా శేట్ల తలకెక్కుతలేదు. గందుకని ఇగమనం పనులు బందువెట్టి కూలిపెంచుకునుడుతప్ప ఏరేమార్గంలేదు. అట్టిఅట్టిగ ఎవడూ ఇయ్యడు. పోరాడందే ఏదైనారాదు ... గందుకని మనఁవంత ఒక్కటై పోరాటం చెయ్యాలె....

ఇంకా ఏదో ఏదో మాటలు విన్పిస్తున్నాయి రంగారెడ్డికి కొత్తగాను, ఉత్తేజంగాను అన్పిస్తున్నాయి- రంగారెడ్డిలో కొత్తస్పృహ. "గిట్ల మా ఎగుసాయదార్లంత ఒక్కటైతే!" రంగారెడ్డి ఆలోచిస్తున్నాడు.

909